**ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను**

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646




శుక్రవారం, డిసెంబర్ 19, 2025 

# మొదలైన చలి





**కామారెడ్డి (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్రాన్ని చలిపులి వణికిస్తోంది. ముఖ్యంగా ఉత్తర భారతదేశం నుంచి వీస్తున్న శీతల గాలుల కారణంగా నేటి నుంచి ఈ నెల 21వ తేదీ వరకు చలి మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు గజగజ వణుకుతున్నారు. సాధారణంగా కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి, కానీ ఈ ఏడాది సంగారెడ్డి జిల్లాలోని కోహీర్ మండలం అత్యంత శీతల ప్రాంతంగా నిలుస్తోంది.

**కోహీర్‌లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు**

సాధారణంగా ఏటా కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ ఈసారి సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సిద్దిపేట జిల్లా పోతిరెడ్డి పేటలో 9.2 డిగ్రీలు, మెదక్ జిల్లా దామరంచలో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం వేళ దట్టమైన మంచు కురుస్తుండటంతో వాహనదారులు, కూలీలు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



# ఈ-కేవైసీ లేకపోయినా సన్న బియ్యం పంపిణీ



**నిజామాబాద (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డు లబ్ధిదారుల మధ్య గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి పౌరసరఫరాల శాఖ తెరదించింది. ఈ నెల 31లోగా (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) పూర్తి చేయకపోతే ప్రభుత్వం పంపిణీ చేయనున్న 'సన్నబియ్యం' నిలిపివేస్తారనే వార్తలు సోషల్ మీడియాలో విపరీతంగా వ్యాపించాయి. ఈ నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ రవీంద్ర స్పందిస్తూ.. అభ్యర్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బియ్యం పంపిణీని నిలిపివేసే ఉద్దేశం

- మిగతా 2లో..




## - లింకులు పంపి దోచేస్తున్న కేడీలు
## - అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం పోలీసుల సూచన

**కామారెడ్డి (ప్రజాజ్యోతి)**

సైబర్ నేరగాళ్ల బరితెగింపు కొత్తరూపం సంతరించుకుంది. ఇప్పటి వరకు ట్రేడింగ్, డిజిటల్ అరెస్టు, మ్యాట్రిమోనియల్ వంటి నేరాలతో అమాయకులను నిండా ముంచిన నేరగాళ్లు ఇప్పుడ ఆర్బిఐ కొత్తగా ప్రవేశపెట్టిన ఉద్గం పథకాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని మోసాలకు దిగసాగారు. ఈ మోసాలను ఓసారి పరిశీలిస్తే దేశ వ్యాప్తంగా కోట్లాది మంది తమ బ్యాంకులోని ఖాతాలలో చిన్న మొత్తాలను అలాగే వదిలేసి ఖాతాలను నిర్వహించడం లేదు. ఇలాంటి ఖాతాలు కోట్ల సంఖ్యలో వున్నట్లు దీనివల్ల 30 వేల కోట్ల రూపాయలు బ్యాంకుల్లో నిర్వహణ లేకుండా

- మిగతా 2లో..



# ఈ-కేవైసీ లేకపోయినా సన్న బియ్యం పంపిణీ



ప్రభుత్వానికి లేదని స్పష్టమైన వివరణ ఇచ్చారు.

ఈ-కేవైసీ ప్రక్రియ అనేది రేషన్ కార్డులో ఉన్న లబ్ధిదారుల వివరాలను ధృవీకరించుకోవడానికి చేసే ఒక ప్రామాణిక చర్య అని అధికారులు తెలిపారు. కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరు కనీసం ఒక్కసారైనా రేషన్ దుకాణానికి వెళ్లి తమ వేలిముద్రలు లేదా కనుపాప గుర్తులను నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే, దీనికి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి తుది గడువు ) విధించలేదని కమిషనర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఎవరినీ రేషన్ కు దూరం చేసే ఉద్దేశం లేదని ఆయన పేర్కొన్నారు.

భవిష్యత్తులో రేషన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ఈ ప్రక్రియ పూర్తి చేయడం మేలని ప్రభుత్వం సూచిస్తోంది. ముఖ్యంగా అనర్హుల పేర్లను తొలగించడానికి, అలాగే కార్డులో ఉండి చనిపోయిన వారి పేర్లను గుర్తించడానికి ఈ ప్రక్రియ దోహదపడుతుంది. లబ్ధిదారులు ఆందోళనతో రేషన్ షాపుల వద్ద గుమికూడకుండా, తమకు వీలైన సమయంలో వెళ్లి ఈ వివరాలను అప్‌డేట్ చేసుకోవచ్చని పౌరసరఫరాల శాఖ తెలిపింది. ప్రభుత్వ అధికారిక ప్రకటనలతో క్షేత్రస్థాయిలో ఉన్న అయోమయం తొలగిపోయినట్లయింది.




వున్నట్లు ఆర్బిఐ ప్రకటించింది. బ్యాంకుల ఖాతాలతో పాటు చిన్నా చితక ఎఫ్డీలు. డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ కూడా లక్షల సంఖ్యలో వుండి పోయాయి. ఏళ్ల తరబడి వీటి నిర్వహణ చూడని ఖాతాదారులు వాటిని వెంటనే మూసివేయడం లేదా సవ్యంగా నిర్వహించి అందులోని డబ్బులను తీసుకోవాలని ఆర్బిఐ కోరింది. ఇందు కోసం ఉద్గం పేరిట ఓ పథకాన్ని ప్రవేశపెట్టింది. మీ ధనం మీ హక్కు పేరిట ఆర్థిక శాఖ ఈ పథకం అమలు చేసింది. ఈ పథకం వచ్చే ఏడాది సెప్టెంబరు 30వ తేదీ వరకు వుంటుంది. రెండు నుంచి పదేళ్ల వరకు నిర్వహణలో లేని ఖాతాల కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. అయితే ఈ పథకాన్ని సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఆర్బిఐ పేరిట ఎస్ఎం ఎస్లు లేదా లింకులు పంపుతూ అనేక మందిని మోసం చేస్తున్నారు. నిర్వహణ చూడని ఖాతాదారులు వీటిని పట్టించుకోవడం లేదు. బ్యాంకు ఖాతాలు కలిగి నిర్వహణ చూడని వారు తమకు వచ్చిన మెసేజ్లు, లింకులు నిజమైనవి గా భావిస్తూ సైబర్ నేరగాళ్ల లింకులను ఓపెన్ చేస్తే అంతే సంగతులు. ఇలా లింకులను క్లిక్ చేసిన ఢిల్లీ, హరియాణా, తమిళనాడుకు చెందిన కొందరు తమ బ్యాంకుల్లో వున్న లక్షలాది రూపాయలు పోగొట్టుకున్నారు. ఐడి, పాస్ వర్డు, ఓటిపిలు పంపుతూ నిమిషాల వ్యవధిలో ఖా తాలను ఈ నేరగాళ్లు ఖాళీ చేస్తున్నారు. ఈ తరహా మోసాలపట్ల అందరు అప్రమత్తంగా వుండాలని, ఫోన్లలో వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటిటిలు, పాస్ వర్డు ఎవరికీ చెప్పవద్దని సైబర్ క్రైం పోర్టల్ అధికారులు, సైబర్ క్రైం పోలీసులుకోరుతున్నారు. ఎలాంటి అను మానం వున్నా 1930 లేదా సమీప పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారు కోరుతున్నారు.

# గాంధీ పేరు మార్చితే ఊరుకునేది లేదు

## తాహెర్ బిన్ అందాన్

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 18 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అందాన్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ)పై విలేకరులతో మాట్లాడారు. భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా మహాత్మా గాంధీ గురించి అందరికీ తెలుసని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనూ, ఇప్పటి తెలంగాణలోనూ ప్రతి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు గాంధీ మహాత్ముని విగ్రహం ఉండేదని గుర్తుచేశారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన మహనేత గాంధీని అందుకే మనం గౌరవంగా చూస్తామని అన్నారు. 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) ఆమోదించబడిందని, 2006 ఫిబ్రవరి 2న అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అధికారికంగా ప్రారంభించారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం లేని కార్మికులకు ఏడాదికి వంద రోజుల పని కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకం ప్రారంభించబడిందన్నారు. అయితే ఈ పథకానికి రూపు మార్చాలన్న ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. స్వాతంత్ర్యం అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే దేశం నడుస్తోందని, గ్రామ పంచాయతీల నుంచి సర్పంచులు, వార్డు మెంబర్ల వరకు ప్రజాస్వామ్య విధానంలో పనిచేస్తున్నారని చెప్పారు. అలాంటి రాజ్యాంగ విలువలను మరిచేలా వ్యవహరిస్తూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్చాలనే ఉద్దేశంతో పార్లమెంట్‌లో బిల్లు పెట్టారని ఆరోపించారు. ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీతో పాటు సర్వసమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే బీజేపీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించామని, ఈ నెల 20, 22 తేదీల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇదే పేరుతో కొనసాగాల్సిందేనని, పేరు మార్చితే ఊరుకునేది లేదని స్పష్టం చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతుల్లో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, డీసీసీ ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న, కిషన్ కేత్ మండల అధ్యక్షుడు గాదరి నర్సారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రిక్క ముత్తెన్న, మామిడి కింద నరేందర్, గొల్ల జనార్ధన్, వారి పల్లి గంగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దిగంబర్, సంద్ర శంకర్, బాకారం సంతోష్, నర్మల భాస్కర్, మైలారం సర్పంచ్ సర్దార్ సదానంద్, ఉప సర్పంచ్ సుగెం నితీష్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ మొట్టల రామ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మరణించిన పోలీస్ కుటుంబానికి ఎస్.బి.ఐ ఇన్సూరెన్స్ ద్వారా కోటి రూపాయల చెక్కును అందించిన పోలీస్ కమిషనర్



**నిజాంబాద్ రూరల్: డిసెంబర్, 18 (ప్రజాజ్యోతి)**

ఎంపల్లి ప్రమోద్ కుమార్, కానిస్టేబుల్ 1923, సి.సి.ఎస్. పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ విధి నిర్వాహణలో మరణించడం జరిగింది. పోలీస్ సాలరీ ప్యాకేజ్ వర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సురెన్స్ క్లెయిమ్ రూపంలో గల రూ? 1,00,00,000/- ( కోటి రూపాయల ) చెక్కును గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య చేతుల మీదుగా కీ? శే? ఎంపల్లి ప్రమోద్ కుమార్ సతీమణి అయిన శ్రీమతి ప్రణిత చెక్కును అందజేయడం జరిగినది. ఈ సందర్భంలో అసిస్టెంటు జనరల్ మేనేజర్ ( ఎస్.బి.ఐ ) సి.హెచ్.రవి కిరణ్ , రీజినల్ మేనేజర్ ( ఎస్.బి.ఐ ) కె. మహేశ్వర్, చీఫ్ మేనేజర్ ( ఎస్.బి.ఐ ) ఎన్.ఎన్.వి. సోమేశ్వర్ రావు , ఎస్.బి.ఐ గంగాస్థాన్ బ్రాంచ్ మేనేజర్ ఎన్. శ్రీవిద్య , నిజామాబాద్ ఎ.సి.పి రాజా వెంకట్ రెడ్డివారి కుటుంబ సభ్యులు హాజరుకావడం జరిగినది.

# లారీ ఢీకొని వృద్ధుడు మృతి



**ఇందల్వాయి, డిసెంబర్ 18, ( ప్రజా జ్యోతి న్యూస్ ):** మండల కేంద్రంలోని మేఘా నాయక తాండకు చెందిన లకావత్ లింబ్య %o/శీ% దేవలాల్,వయసు (70) గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం ఎన్ని గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద ఉదయం 11:30 గంటల నిమిషాల సమయంలో యాక్సిడెంట్ జరిగినట్లు అదే గ్రామానికి చెందిన లకావత్ ప్రభు తన కుమారుడికి సమాచారం అందించడంతో అక్కడికి హుటా హుటిన వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీ కొట్టులో టీ త్రాగి తిరిగి నడుచుకుంటూ ఇంటికి వస్తుండగా వెనుక నుండి అతివేగంతో తీసుకెళ్లగా తలపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అతివేగంతో నడిపిన లారీ డ్రైవర్ అతని పేరు సూర్యనారాయణ %o/శీ% రామ్ లఖన్, మహారాష్ట్రకు చెందిన లారీ డ్రైవర్ అజాగ్రత్తతో నడపడంతో వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. లారీ నెంబర్ %వీ 43 దీ+% 7211 గల నెంబర్ లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.



# పోచారం శ్రీనివాసరెడ్డి, భాస్కర్ రెడ్డిలను కలిసిన నూతన సర్పంచులు







## ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనం

**బాన్సువాడ ఆర్.సి., డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ని, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ని మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు.బాన్సువాడ పట్టణ కేంద్రంలోని పోచారం నివాసంలో జరిగిన ఈ భేటీలో నసురుల్లాబాద్, బీర్కూర్, బాన్సువాడ గ్రామీణ మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీలకు ఎన్నికైన సర్పంచులు పాల్గొన్నారు. మూడవ విడత ఎన్నికల్లో మొత్తం 57 గ్రామ పంచాయతీలకు గాను పోచారం బలపరిచిన అభ్యర్థుల్లో 14 మంది ఏకగ్రీవంగా, మొత్తం 41 గ్రామ పంచాయతీ స్థానాల్లో విజయం సాధించడంపై పోచారం శ్రీనివాసరెడ్డి, పోచారం భాస్కర్ రెడ్డి నూతన సర్పంచులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని పోచారం శ్రీనివాసరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యంలో గెలుపు%-%ఓటములు సహజం. ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ మెంబర్లు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు. మీ అందరికీ మేము అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు.

# ఇంటి నుంచే యూరియా బుకింగ్

**సదాశివనగర్ డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)**

యూరియా పంపిణీని సులభతరం చేసినందుకు రైతుల కోసం ప్రత్యేక యాప్ ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. యూరియా బుకింగ్ మొబైల్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేసే విధానాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఐఏఎస్ గోపి వ్యవసాయ శాఖ అధికారులకు మరియు డీలర్లకు వివరించారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 20 వ తేదీన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యాప్ ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ యాప్ లో సమీప డీలర్ల వద్ద జిల్లా స్థాయిలో ఎన్ని యూరియా బస్తాలు ఉన్నాయో రైతులు చూసుకునే సౌలభ్యం కలదు అన్నారు. ఈ యాప్ లో రైతులు తమ పంట వివరాలు సాగు విస్తీర్ణం నమోదు చేసిన వెంటనే యూరియా పరిమాణం స్వయంచాలకంగా లెక్కింపబడుతుంది. బుకింగ్ పూర్తయిన వెంటనే బుకింగ్ ఐడి లభిస్తుంది. ఆ ఐడి చూపించి యూరియాను పొందవచ్చని తెలియజేశారు. ముందస్తు బుకింగ్స్ సౌకర్యంతో



పాటు అనుకూలమైన డీలర్ ను ఎంపిక చేసుకోవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో, ప్రజాపతి, పిఎసిఎస్ చైర్మన్లు, సీఈఓ లు ఏఈవోలు కళ్యాణి, గాయత్రి, కవిత, శ్రీలక్ష్మి, ప్రణీత, శ్రీనివాస్, మరియు డీలర్లు పాల్గొన్నారు

## వరి నారు మడులను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 18**

బీబీపేట మండల కేంద్రంలో చలి ఎక్కువగా ఉన్నప్పుడు వరి నారుమడిలో జింకు లోపం ఉంటుందని వ్యవసాయ నారుమళ్లను మండల వ్యవసాయ అధికారులు రైతుల సమక్షంలో పరిశీలించడం జరిగింది. ఇట్టి జింకు లోపం ఎలా గుర్తించాలో అనంతరం ఎలా పరిష్కరించాలో ఏఈఓ రాఘవేంద్ర రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా ఏఈఓ రాఘవేంద్ర రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అధిక చలి ఉండడం వలన నారు పేరగకపోవడంతో పాటు ఎరుపు రంగులోకి వస్తుందని ఇది జింకు లోపం వలన జరుగునని వివరించారు. ఇది ఎలా గుర్తించడం అనగా ముదురాకు చివరలో మధ్య ఈనకు ఇరువైపులా తుప్పు లేక ఇటుక రంగు మచ్చలు కనబడతాయి. క్రమేపి ఆకు మొత్తం వ్యాపిస్తుంది. ఆకులు చిన్నవిగా, పేలుసుగా ఉండి వంచగానే శబ్దం వస్తూ విరిగిపోతుంది. నత్రజని వేసినప్పటికీ నారు పచ్చబడదు. ఇలాంటి లక్షణాలతో వరి నారు కనబడుతుంది. ఇట్టి లక్షణాల నివారణకు జింక్ సల్ఫేట్ 2గ్రా. ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలి అని రైతులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ఏఈఓ రాఘవేంద్ర మరియు రైతులు పాల్గొన్నారు.



## అదనపు విద్యుత్ పోల్స్ బిగింపు



**రామారెడ్డి డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని 2వ వార్డులో డ్యామేజ్ కరెంట్ పోల్ తొలగించి నూతన కరెంట్ పోల్ బిగించడం జరిగింది. గల్లీలోని కాలనీవాసులకు విద్యుత్ పోల్ సరిగా లేకపోవడం వలన విద్యుత్తు అంతరాయంతో ఇబ్బందులకు గురయ్యారని ఈ విషయంపై ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ స్పందించినందుకు రామారెడ్డి కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు పిప్పరి గణేష్, సత్యం,వెంకటేష్, మహేష్,ఉన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్ ఈ యొక్క పనులను దగ్గరుండి పరిశీలించి పనులను చేయించడం జరిగింది.

## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన మాజీ జెడ్పిటిసి

### జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

**రామారెడ్డి డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)**



రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని , జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి తో పాటు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల పై చర్చించినట్లు తెలిపారు. వచ్చే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో మరింత ఉత్సాహంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, ఎంపీపీ, జెడ్పి చైర్మన్ లను పూర్తిగా కైవసం చేసుకునేలా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో గుర్తింపు ఉంటుందని భరోసా కల్పించినట్లు తెలిపారు.

## గాంధారిలో ప్రజల విశ్వాసం-మమ్మాయి

### రేణుక -సంజీవ్ యాదవ్ ఘనత

**గాంధారి డిసెంబర్ 18(ప్రజాజ్యోతి)**

గాంధారి ప్రజలు అన్ని రకాల ప్రలోభాలను తోసిపుచ్చి, ప్రజా నాయకురాలు రేణుక సంజయ్‌ను ఎన్నుకోవడం పట్ల జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గాంధారిలో నూతన సర్పంచిగా ఎన్నికైన రేణుక%-%సంజయ్ యాదవ్ దంపతులను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాభివృద్ధి లక్ష్యంగా సేవలందించిన మాజీ సర్పంచ్ సేవలను గుర్తు చేశారు. అయన సేవలను కొనసాగిస్తూ, ప్రజల గౌరవాన్ని నిలబెట్టుకునే విధంగా రేణుక%-%సంజయ్ పనిచేయాలని ఆకాంక్షించారు.గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని, ప్రజల నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టుకోవాలని సూచించారు.ఆయన సతీమణిని ఎన్నుకోవడం ప్రజల గొప్ప నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమం లో ఏం సి చైర్మన్ బండారి పరమేష్, సొసైటీ చైర్మన్ పెద్ద బూరి సాయికుమార్, చేద్మల్ మాజీ సర్పంచ్ మురారి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# పిక్టోరియల్ హైదరాబాద్ గ్రంథ సృష్టికర్త కొర్వి కృష్ణస్వామి

- హైదరాబాద్ మొట్టమొదటి మేయర్
- హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ రూపకర్త
-19 డిసెంబర్ 58 వ వర్ధంతి
- డా.పోలం సైదులు ముదిరాజ్



రామారెడ్డి డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)

చరిత్రలో తనకంటూ ఒక చెదరని ముద్రవేసుకుని భవిష్యత్తుతరాలకు మార్గదర్శకం అయిన కృష్ణస్వామి జీవననేపథ్యం చూస్తేఆశ్చర్యమేయడమే గాకుండా,సమాజంపట్ల మక్కువ,దూరదృష్టి,బడుగు బలహీనవర్గాల అభివృద్ధిని

**కాంక్షించేవిధానం,లక్ష్యం..!**

నెరవేరణకు అనుసరించిన ప్రణాళికాయుతమైన పద్ధతులు,నిస్వార్థసేవ ఆయనకే సొంతమయ్యిందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.అగ్రవర్ణాల ఆదిపత్యంలో పీడనానికి గురవుతున్న హైదరాబాద్ సంస్థానంలోగల మరట్వాడలోని జల్నా అనే మారుమూల గ్రామంలో 1893 ఆగస్టు 25 కృష్ణాష్టమిరోజున పేదరైతు కుటుంబంలో జన్మించాడు.గ్రామీణ సామాజికనేపథ్యం కావడంతో అక్కడ దోపిడికిగురవుతూ,అష్టకష్టాలు పడుతున్న ప్రజానీకం,వారు అవలంబిస్తున్న మూఢనమ్మకాలు,ఆచారాలను ప్రత్యక్షంగా చూడడం జరిగింది.వృత్తిరీత్యా తనతండ్రి బ్రిటిష్ సైన్యంలో పనిచేయడంతో త్యాగశీలత తనలో మమేమయ్యిందని చెప్పవచ్చు.

**చాదర్ ఘాట్ ఉన్నత పాఠశాలలో..!**

మెట్రిక్యులేషన్ పూర్తిచేసి,నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి,హైదరాబాద్ రాజ్య ప్రధానమంత్రి మహారాజ్ కిషన్ ప్రసాద్ వద్ద అంతరంగిక కార్యదర్శిగా సేవలందించారు.ఆ తరువాత ఆడిటర్ జనరల్ కార్యాలయంలో ఉద్యోగం చేపట్టారు.ఆపై ఆంగ్ల దినపత్రిక అయిన డెక్కన్ స్టార్ లో,ఉర్దూ దినపత్రిక అయిన మసావత్ మరియు న్యూఎరా పత్రికలలో సంపాదకుడిగా పనిచేశారు.అలాగే సియాసత్,రయ్యత్,రహనుమా-ఏ-డెక్కన్,ఎమ్రోన్ వంటి అనేక

**ఉర్దూపత్రికలలో ఎన్నో కాలమ్స్...!**

వ్రాశాడు ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషావేత్తగా మారి ఎన్నోరచనలు గావించారు.హైదరాబాద్ చరిత్ర,గోవా స్వాతంత్రోద్యమం తదితర అంశాలపై అనేకపుస్తకాలు రచించాడు.1918లో "సోషల్ సర్వీస్ కాన్ఫరెన్స్" నిర్వహించి ఎంతోమందిచే ప్రశంసలు పొందారంటే సమాజంపై ఆయనకున్న మక్కువ ఎలాంటిదో తెలియకనే తెలుస్తుంది. కొర్వి కృష్ణస్వామి తానుచేయదలచిన పనిలో నాణ్యతను,సాంకేతికతను పొందుపరిచి,నిబద్ధతను చాటుకోవడానికి బొంబాయిలో ముద్రణ,ప్రచురణ సాంకేతికకోర్సులో చేరి,దానిని పూర్తిచేసి తనమేధస్సుకు మరింత పదునుపెట్టారని చెప్పవచ్చు. ఆతర్వాత హైదరాబాద్ చేరుకొని పరిశ్రమ నెలకొల్పడానికి పూనుకొని,నిరంతర కృషి, పట్టుదలతో 1925లో గౌలిగూడలో చంద్రకాంత్ ముద్రాలయం స్థాపించి,హైదరాబాద్ చరిత్రను శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోయేవిధంగా తలిచి,చిత్రాలతో రూపొందించాలని భావించి,లండన్ నుండి ప్రత్యేకమైన పేపర్ దిగుమతి చేసుకోని

హైదరాబాద్ గొప్పతనాన్ని..!

రచనతోపాటు చిత్రాలతో ముద్రించి,బైండింగ్ పై బంగారపురంగుల అక్షరాలతో ఆకర్షణీయంగా,నాణ్యతయుతంగా 1200పేజీలు కలిగిన పిక్టోరియల్ హైదరాబాద్ గ్రంథాన్ని 2 వాల్యూమ్ లుగా తీసుకురావడానికి దశాబ్దంపైగా సమయాన్ని వెచ్చించి 1929లో మొదటివాల్యూమ్,1934లో రెండవవాల్యూమ్ లను ప్రచురించారు.ఇక్కడ ఆసక్తికరమైనవిషయం ఏమిటంటే ఈప్రచురణ ప్రక్రియలో రాజ్యకుటుంబానికి చెందిన ప్రధాని కిషన్ ప్రసాద్,సాలార్జంగ్ సోదరుడు నవాబ్ బహదూర్ లు చంద్రకాంత్ ప్రింటింగ్ వద్దకువెళ్లి ఎప్పటికప్పుడు విషయాలు తెలుసుకుంటూ ఉండేవారు.అలాగే ఈ చారిత్రాత్మకమైన గ్రంథాన్ని పలుజాతీయ

అంతర్జాతీయ పత్రికలన్నీ..!

ప్రశంసలతో ముంచెత్తాయి అంటే అతనుచేసే పనిపట్ల శ్రద్ధ,దీక్షత ఎలాంటిదో అర్థంకాకమానదు.తర్వాతి కాలంలో ఈగ్రంథం రిఫరెన్స్ గ్రంథంగా చాలాప్రసిద్ధి చెందిందని చెప్పడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు.సాంకేతికతోకూడిన నాణ్యతను సమాజానికి పరిచయంచేసిన వ్యక్తిగా పేరుగాంచడం ఒక్కేత్తయితే కుతుబ్షాహి కాలంనుండి అసఫ్ జాహీల కాలంవరకు ఎవ్వరూచేయలేని పనిని,నిరంతర కార్యదీక్షతో,పట్టుదలతో,అహర్నిశలు శ్రమించి,నాణ్యతయుతమైన ప్రచురణ వ్యవస్థను రూపొందించి,పిక్టోరియల్ హైదరాబాద్ ను ప్రచురించి,ఒకనూతన విజన్ ను ప్రపంచానికందించి,హైదరాబాద్ చరిత్రను విశ్వవ్యాప్తంగా తెలిసేలాచేసిన ఘనత ఆయనకే దక్కిందని చెప్పవచ్చు.

కృష్ణస్వామి ఏపని చేపట్టినా...

ప్రణాళికాయుతంగా అడుగులువేస్తూ,నిరంతర కార్యదీక్షతో చేయడం ఆయనకేచెల్లిందని

చెప్పవచ్చు.సమాజంలోగల,అసమానతలు,దోపిడీలు,వివక్షత,మూఢనమ్మకాలు చూస్తూ బాధపడకుండా రూపుమాపాలనితలిచి మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,పెరియార్ లాంటి మహొన్నతవ్యక్తుల అడుగుజాడల్లో నడవాలనితలిచి,వారసత్వాన్ని పుణికితెచ్చుకుని ఆచరించి రుజువుచేసిన గొప్ప మానవతావాదని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.బహుజనవర్గాల విముక్తికి సైద్ధాంతిక,వ్యవస్థాగతప్రణాళిక రూపొందించుకొని,భూమిలేని మనుషులు సమాజంలో అభివృద్ధి చెందాలంటే ఆధునికవిద్య ఎంతో అవసరమని భావించి,అందులో ముఖ్యంగా దళితబహుజనులు,స్త్రీలు విద్యనభ్యసించాలని తలిచి,సామాజిక అభివృద్ధి కోసం స్త్రీని కేంద్రంగా చేసుకోవడం పూలేనుండి గ్రహించి,1921లో పాతబస్తీలో హిందీ మీడియంలో కన్యక

బాలికా పాఠశాలను ప్రారంభించాడు..!

స్వాతంత్రోద్యమంలో భాగంగా మహాత్మాగాంధీ హైదరాబాద్ వచ్చినప్పుడు ఈపాఠశాలను సందర్శించి కొనియాడారు అంటే దాని ప్రాముఖ్యత ఏపాటిదో అర్థంకాకమానదు.

కుల,మతాలకతీతంగా హైదరాబాద్ సంస్థానంలోని సమకాలీనులతో పనిచేస్తూ అభివృద్ధికి పాటుపడటంతో తొలితరం బహుజనుల సంఘసంస్కర్తగా పేరుగాంచారు.అలాగే సామాజిక,ఆర్థికదోపిడీకి గురైన రైతుకుటుంబానికి చెందిన కృష్ణస్వామి ,సమాజానికి జ్ఞానాన్ని అందించాలనే

పూలే సంస్కరణల్లో ప్రారంభించి...!

ఆచరిస్తూ,ఆధునికవిద్య ద్వారా సామాజిక చైతన్యంతో మార్పువచ్చి,తద్వారా ఆర్థిక,రాజకీయవకాశాలు వస్తాయని వివరిస్తూ,1922లో మొదటిసారిగా ముదిరాజ్ సంఘాన్ని ఏర్పాటుచేసి,తెలంగాణ వ్యాప్తంగా గ్రామాలను సందర్శించి,అక్కడి ముదిరాజుల ఆర్థిక,సామాజిక పరిస్థితులను అధ్యయనంచేస్తూ,90శాతం ముదిరాజులు గ్రామాలలో అష్టకష్టాలతో జీవిస్తున్నారని తలిచి,అక్కడి మూఢాచారాలు,దురాచారాలను ఖండిస్తూ, చైతన్య పరుస్తూ,దాతలను సమీకరించి,ప్రోత్సహించి ప్రత్యేక విద్యాలయాలు,హాస్టల్స్ స్థాపించి,మేధాశక్తియే బానిసత్వాన్ని బద్దలుకొడుతుందని చాటిచెప్పిన మేధాశీలి కృష్ణస్వామి అనిచెప్పడంలో ఎలాంటి అవాస్తవంలేదు.1925లో జాంబాగ్ దేవాలయంలో హిందూధర్మ పరిషత్ మహాసభను స్థాపించాడు.1926లో రావుబహదూర్ వెంకట్రామిరెడ్డి,మాడపాటి హనుమంతరావు,పండిత నరేంద్రజీలతో కలిసి సుల్తాన్ బజార్ లో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం రజతోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఘనత

ఆయనదే.ఉన్నతమైన బహుజనుల..!

అండదండలు,ఆర్థిక,సలహా,సహకారాలతో స్వచ్ఛంద సేవలను ఏర్పాటుచేసి నిస్వార్థంగా,నిష్పక్షపాతంగా పేదదళిత బహుజనులకు సేవలందించారు.అభివృద్ధి అనేది ఆధునికవిద్యతో మొదలై,ఉద్యోగంతో కుటుంబం ఆతర్వాత సంఘం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించిన అపరమేధావి.ఈరకంగా సామాజిక సేవలు అందిస్తూనే,చట్టసభలలో ఉంటే మరింతసేవను వ్యాపింపచేయవచ్చని తలిచి,ప్రత్యక్షరాజకీయాలలో అడుగుపెట్టి 1933 నుండి 25 సంవత్సరాలపాటు హైదరాబాద్ నగరపాలకసంస్థలో చుడిబజార్ ప్రాంతానికి మున్సిపల్ కౌన్సిలర్ గా పనిచేశాడు.1940,1955లో డిప్యూటీ మేయర్ గా పనిచేసి,1957 నుండి 1958 వరకు హైదరాబాద్ 4వ మేయర్ గా,నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించాక మొదటి మేయర్ గా చరిత్రలో తమపేరును శాశ్వతంగా లిఖించుకున్నాడు అనిచెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు.హైదరాబాద్ మేయర్ గా ఉన్నకాలంలో

హైదరాబాద్ కు మాస్టర్ ప్లాన్..!

రూపొందించి నగరంపై చెరగని ముద్రవేసి,భవిష్యత్ తరాలకు మార్గదర్శకులయ్యారు.ఆయన చేతిలోనున్న అధికారంతో నగరంలో మనిషిలాగే రిక్షాను రద్దుచేసి,దానిపై ఆధారపడి జీవనం కొనసాగించే వారికి మరో ఉపాధికల్పించి,ఒక మనిషిని మరోమనిషి ఇలా మోయకూడదనే సహృదయాన్ని సమాజానికి చాటుతూ,కాలినడకతో కార్యాలయానికి వెళ్లేవారు.ఇలా దాదాపు 30సంవత్సరాలు రాజకీయ జీవితంలో కొనసాగడం అంటే ప్రజలకు ఆయన పైగల నమ్మకం ఎలాంటిదో ప్రతిఒక్కరికి అర్థంకాకమానదు.1960లో బ్యాక్ వర్డ్ క్లాస్ అసోసియేషన్ ఏర్పడటానికి కారణమయ్యాడు.ఆయన విభిన్నరంగాలు అనగా పాత్రికేయ,రచయిత,విద్యావేత్త,స్వాతంత్ర సమరయోధుడు,బహుభాషావేత్త,బహుముఖ ప్రజ్ఞాశాలి,ముదిరాజ్ సంఘం తొలివ్యవస్థాపక అధ్యక్షుడిగా,హైదరాబాద్ నగర మాజీమేయర్ గా సేవలందించి 19 డిసెంబర్ 1967లో మరణించారు.ఇక్కడ ఆసక్తికర విషయం ఏమిటంటే తనమేధాశక్తితో,వ్యాపార లక్షణాలతో,ఆయనకున్న పరిచయాలతో,రాజకీయ పదవులద్వారా కొన్ని లక్షలకోట్ల ఆస్తులు సంపాదించిన ఆశ్చర్యపోనక్కరలేదు.కానీ ఆయన చనిపోయిన సందర్భంలో

దహన సంస్కరణలకు..!

కూడా చిల్లిగవ్వ లేకుంటే తన మిత్రులు ఆర్థికసహకారం చేసి కార్యక్రమాలు చేశారంటే ఆయన నిస్వార్థసేవకు ఆయనకాయనేసాటి.రాజకీయాలంటే ఆస్తులు సంపాదించుకుంటూ,తరతరాలకు మూటకట్టుకోవడం కాదు.నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితం కావడం అని చెబుతూ ఆచరణలో సుసాధ్యం చేసిన మహానుభావుడాయన అనిచెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.సమాజసేవకే తనజీవితాన్ని అంకితంచేసిన ఆ మహానుభావుడి జయంతి,వర్ధంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తూ,పత్రిక,రచన,సేవ,రాజకీయ రంగాలలో ప్రావీణ్యం కలిగినవారికి ఆయన పేరిట అవార్డులు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.యావత్తు జాతి కొర్వి కృష్ణస్వామిని ఆదర్శంగా తీసుకోని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆశిద్దాం.

## ఘనంగా జగదాంబ మాత-సేవాలాల్ మహారాజ్ ఆలయ 6వ వార్షికోత్సవం



గాంధారి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)


గాంధారి మండలంలోని గుడివెనుక తాండలో శ్రీ జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయ ఆరో వార్షికోత్సవ వేడుకలను తాండా వాసులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హెూమాలు, పూజలు, భజనలు నిర్వహించగా, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో గాంధారి మాజీ జడ్పీటీసీ తానాజీరావు, ఎస్.ఐ. ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ పత్తి శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్డి రాజులు, మాజీ డైరెక్టర్ డోలు సాయిలు, నాయకులు చాకలి మోహన్‌తో పాటు పలువురు బంజారా నాయకులు పాల్గొన్నారు.భక్తులు మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, ఐక్యతతో ముందుకు సాగితే గ్రామాభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండా పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## నూతన సర్పంచ్ కి సన్మానం

సదాశివనగర్ డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామ నూతన సర్పంచ్ ఎడ్ల నర్సింలుకు బారాస నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో గ్రామస్తులు ఎంపీటీసీగా, ఈసారి సర్పంచిగా గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమయస్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. నీ పనితీరే రేపటి బిఆర్ఎస్ కు కొండంత బలమని ఆయన పేర్కొన్నారు. ఆయనతో పాటు బీసీ జిల్లా నాయకుడు కళాలి సాయ గౌడ్, కుప్రియాల్ టిఆర్ఎస్ అధ్యక్షుడు చాకలి లింగం తదితరులు పాల్గొన్నారు



# పెండింగ్ డబ్బులు చెల్లిస్తేనే లెప్రసి సర్వే కొనసాగిస్తాం

**సదాశివనగర్ డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వైద్యరంగంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు గతంలో నిర్వహించిన లెప్రసీ సర్వేకు డబ్బులు చెల్లించకుండా మళ్ళీ సర్వే నిర్వహించాలని అధికారులు ఒత్తిడి చేయడం సరైన నిర్ణయం కాదని అన్నారు. డబ్బులు చెల్లిస్తేనే సర్వే కొనసాగిస్తామని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ జిల్లా వైద్య అధికారి డిఎం హెచ్ ఓ డాక్టర్ విద్యకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు గతంలో నిర్వహించిన లెప్రసీ డబ్బులు చెల్లించకుండా మళ్లీ సర్వే కొనసాగించాలని అధికారులు ఒత్తిడి చేయడం అధికారులు మాట తప్పడమేనని ఆయన సందర్భంగా అన్నారు.. గత సంవత్సరం నిర్వహించిన లెప్రసీ సర్వేకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించకుండా అధికారులు మళ్లీ సర్వే నిర్వహించాలని పీహెచ్ సి ల వారీగా ఆశాలపై ఒత్తిడి చేయడం సరైన నిర్ణయం కాదని డబ్బులు చెల్లిస్తేనే సర్వే కొనసాగిస్తామని ఆయన అన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా డ్యూటీలు నిర్వహిస్తే ఇంతవరకు డబ్బులు చెల్లించకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని ఈ నెలలో 11,14,17 తేదీలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఆశ వర్కర్లు విధులు నిర్వహిస్తే ఇప్పటివరకు ఒక రూపాయి చెల్లించలేదని ఆయన అన్నారు.. అదేవిధంగా గతంలో నిర్వహించిన పల్స్ పోలియో డబ్బులు కూడా చెల్లించ లేదని ఆయన అన్నారు. అదేవిధంగా ఏఎన్సి టీబీ టార్గెట్ రద్దు చేయాలని సబ్ సెంటర్లో ఓపి డ్యూటీలను రద్దు చేసి ప్రతినెల ఆశ బిల్ పేపర్స్ కు



సర్వేకు సంబంధించిన సామాగ్రి అధికారులు ఇవ్వాలని ప్రతి నెల ఆశా బిల్ పేపర్స్ అధికారులు ఇవ్వకుండా ఆశలతో తెప్పిస్తున్నారని క్వాలిటీతో కూడిన యూనిఫామ్స్ ఇవ్వాలని ఆశా డే సందర్భంగా ఆశలకు ఇచ్చే వ్యాక్సిన్ను సబ్ సెంటర్లు వారిగా డోర్ డెలివరీ చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి డబ్బులు చెల్లిస్తేనే సర్వే కొనసాగిస్తామని లేదంటే సర్వేను పూర్తిగా బహిష్కరిస్తామని ఈ సందర్భంగా అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కీసరి ఇందిరా,లతా, మంజుల మమత, రాజమణి తదితరులు పాల్గొన్నారు

# అప్పుడు భార్య ఇప్పుడు భర్త



**మోర్తాడ్ డిసెంబర్ 18(ప్రజా జ్యోతి)**

మోర్తాడ్ గ్రామ పంచాయతీ పదవి రెండు పర్యాయాలు ఒకే కుటుంబానికి దక్కాయి. ఈ సారి మోర్తాడ్ సర్పంచ్ గా బోగ ఆనంద్ విజయం సాధించారు. గత విడతలో ఆయన భార్య ధరణి సర్పంచ్ గా పనులు చేసారు. ఆ సమయంలోనే ధరణి తో పాటుగా ఆనంద్ పూర్తి స్థాయిలో సేవలో నిమగ్నం అయ్యారు. ఆనాటి నుండి మంచి నాయకుడిగా ఆనంద్ పేరు సంపాదించుకున్నారు. పదవి లేకున్నా కూడ ప్రజలకు అందుబాటులో వుండి నిస్వార్థపరుడని పేరు సంపాదించుకున్నారు. మొదట్లో తెరాస అధిష్టానం కూడ మోర్తాడ్ అభ్యర్థి విషయంలో ఆలోచన చేసినప్పటికిని ఆనంద్ కున్న ప్రజాభిమానాన్ని గమనించి ఆయనకే మద్దతూ ఇవ్వాలని పార్టీ శ్రేణులకు సూచించారని సమాచారం. పోటీ ఎక్కువగానె కనిపించినప్పటికీని ఆనంద్ కే మోర్తాడ్ ప్రజలు పట్టం కట్టారు. ఆనంద్ కు 3133 ఓట్లు రాగ సమీప అభ్యర్థి గోపి కి 2015 ఓట్లు వచ్చాయి. అంటే దాదాపు 800 పై చిలుకు మెజారిటీ లభించింది. మొత్తానికి గత విడత భార్య ధరణి సర్పంచ్ గా పని చేయగా ఈ సారి భర్త ఆనంద్ పూర్తి స్థాయి సర్పంచ్ గా సేవలు అందించనున్నారు.

# చలి ప్రభావం నుంచి జాగ్రత్త పడాలి

## డాక్టర్ సురేష్

**రామారెడ్డి డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)**

వాతావరణంలోని మార్పుల వలన ఈ మధ్య గత కొన్ని రోజులు గా చలి తీవ్రత ప్రభావం వల్ల కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయి, ప్రజల జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోంది, జలుబు, ఫ్లూ, సైనస్, బ్రోన్కైటిస్ వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి, పిల్లలు, వృద్ధులకు న్యుమోనియా వంటివి రావచ్చు, దట్టమైన పొగమంచు వల్ల రోడ్డు ప్రయాణాలకు అంతరాయం కలుగుతుంది. ముఖ్యంగా ఉదయం, రాత్రి వేళల్లో ప్రయాణాలు ప్రమాదకరం, కాబట్టి వెచ్చని దుస్తులు, జాగ్రత్తలు తప్పనిసరి.

**చలి ప్రభావం వల్ల కలిగే సమస్యలు..!**

ఆరోగ్య సమస్యలు జలుబు, దగ్గు, ఫ్లూ, సైనస్, బ్రోన్కైటిస్, ఆస్తమా, న్యుమోనియా వంటివి ఎక్కువవుతాయి.చిన్న పిల్లలు, వృద్ధులకు వీరికి చలి వల్ల న్యుమోనియా వంటి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది.

శరీరానికి ఇబ్బంది రోగనిరోధక శక్తి తగ్గడం, కీళ్ల నొప్పులు, చర్మం పొడిబారడం వంటివి జరుగుతాయి.రవాణాకు అంతరాయం, దట్టమైన పొగమంచు కారణంగా రైళ్లు, రోడ్డు రవాణా ఆలస్యం కావడం, ప్రమాదాలు జరగడం జరుగుతుంది.

జనజీవనం స్తంభించడం ఉదయం వేళల్లో ప్రజలు బయటకు రావడానికి ఇబ్బంది పడతారు, దీంతో సాధారణ కార్యకలాపాలకు ఆటంకం కలుగుతుంది.



**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..!**

దుస్తులు వెచ్చని దుస్తులు, స్వెటర్లు, శాలువాలు ధరించడం.

ఆరోగ్యం ముఖానికి మాస్కులు ధరించడం, విటమిన్ డి కోసం సూర్యరశ్మిలో నడవడం.ఆహారం ఉల్లిపాయలు, నువ్వులు, ఆవాలు వంటివి తీసుకోవడం, గోరువెచ్చని నీరు తాగడం.వ్యాయామం ఇంట్లో తేలికపాటి వ్యాయామాలు, యోగా చేయడం.ప్రయాణం దట్టమైన పొగమంచు ఉన్నప్పుడు ప్రయాణించకపోవడం, తప్పనిసరి అయితే హెడ్‌లైట్లు, ఫాగ్‌లైట్లు ఆన్ చేసి నెమ్మదిగా నడపడం. ఈ జాగ్రత్తలు పాటిస్తూ, చలి తీవ్రత నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు అని తగు సూచనలు చేశారు.

# అంతా ప్రశాంతం

**మోర్తాడ్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి )**

ఎన్నికల పర్వం ముగియడంతో గ్రామలలో ప్రశాంతత ఏర్పడింది. ఇన్ని రోజుల పాటు ప్రచార హోరు ర్యాలిలు మైకుల ద్వారా ప్రచారం, ఇంటింటికి తిరుగుతూ ప్రచారాలతో అంతా హడావిడి వాతావరణం కన్పించింది. ఏ గ్రామాలలో చూసిన ఇదే పరిస్థితి. విందులతో అంతటా చర్చలే. ఎన్నికలు ముగిసి ఫలితాలు వెళ్లడి కావడంతో ఆ హంగామా పర్వానికి తెర పడింది. కుడళ్ళ వద్ద జన సందోహం లేదు బయట నాయకుల సందడి లేదు మైకుల హోరు లేదు అంతా ప్రశాంతం. ఎక్కడైనా హోటల్ల వద్ద అభ్యర్థుల గెలుపు ఓటమిలపై చర్చలు మాత్రం జోరుగా సాగుతున్నాయి. ప్రధానంగా ఓడిపోయినా అభ్యర్థుల విషయంలో వారి అనుచరులు లెక్కలు వేసుకుంటున్నారు. ఇంత పకడ్బందీగా వ్యూహాత్మకంగా ప్రచారం చేసిన కూడ ఆశించిన స్థాయిలో ఓట్లు ఎందుకు పడలేదనె విషయంలోనే చర్చలు కన్పిస్తున్నాయి. మొత్తానికి సర్పంచ్ ల ఎన్నికల పర్వం ముగియడంతో హంగామా తగ్గిపోయిన గ్రామాలలో త్వరలో జరుగనున్న ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల విషయంలో ఆశవాహులు అంచనాలకు సిద్ధమవుతున్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**రాజంపేట డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో మంగళవారం రాత్రి జరిగిన సంఘటనలో ఆర్గొండ సిదయ్య ఆకలతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన నేపథ్యంలో మృతుడి కుటుంబానికి తోచిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కామారెడ్డి చిత్తల పోచవ దాతృత్వ సంస్థ ఆధ్వర్యంలో ఈ సహాయం అందించబడింది. ఈ కార్యక్రమంలో చిత్తల పోచవ సంఘం సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి అండగా నిలిచారు.



# నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ఘనంగా సన్మానం

**రామారెడ్డి డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో ఇటీవల జరిగిన మొదటి విడత స్థానిక ఎన్నికల పంచాయతీ పోరులో భారీ మెజార్టీతో రామారెడ్డి నూతన గ్రామ సర్పంచ్ గా బండి ప్రవీణ్ కుమార్, అదేవిధంగా ఉప సర్పంచ్ హనుమల నవీన్ ల కు రామారెడ్డి కుమ్మరి సంఘం అధ్యక్షుడు అశోక్, ఉపాధ్యక్షుడు లింగం,భాస్కర్, శంకర్, నారాయణ, భూమయ్య, స్వామి, లక్ష్మణ్, అంజయ్య,రంజిత్, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు కుమార సంఘం తరపున ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# కార్యకర్తకు అండగా ఉంటాం...

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్ రెడ్డి

**ధర్పల్లి: డిసెంబర్/ 18 (ప్రజా జ్యోతి)**

ధర్పల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రిక్క దినకర్ ని మన నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటిపల్లి నాగేష్ రెడ్డి పరామర్శించారు. ధర్పల్లి మండలం దమ్మన్నపేట్ గ్రామం లో ఇటీవల రిక్క జాన్సన్ మృతి చెందినందున విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటిపల్లి నాగేష్ రెడ్డి పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మరణానికి గల కారణాలు తెలుసుకున్నారు.ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

